




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



అక్షర విజేత

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :68 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 10 బుధవారం డిసెంబర్2025




# రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష...

-ఫ్రీహోల్డ్ కింద ఉన్న 5.74 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై పునఃపరిశీలన

-గత ప్రభుత్వ నిర్ణయంపై ఆరా తీసిన సీఎం చంద్రబాబు

-రెవెన్యూ శాఖపై సమీక్షలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ

-2.77 కోట్ల కుల ధృవపత్రాలను ఆధార్‌తో అనుసంధానం

-భూ రికార్డుల అప్‌డేషన్, సర్వే ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచన

2

## 5.74 లక్షల ఎకరాల రికార్డుల పునఃపరిశీలనకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించిన అసైన్డ్ భూములపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను క్షుణ్ణంగా పునఃపరిశీలించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం అమరావతిలో రెవెన్యూ శాఖ పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫ్రీహోల్డ్ విధానంతో పాటు 22ఏ (బి-ఫారం) రీసర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

-పౌరసత్వానికి ముందే ఓటర్ల జాబితాలో సోనియా పేరు చేరిందంటూ పిటిషన్

-సోనియా గాంధీ, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసిన ప్రత్యేక కోర్టు

-కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై విచారణ

-ఫోర్జరీ పత్రాలతో పేరు చేర్చారని పిటిషనర్ ఆరోపణ

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే, అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేరిందన్న ఆరోపణలపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంపై సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు పంపింది. వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.



2

# మోదీ ఓ అభినవ బ్రిటీషర్



2

# ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

నిబంధనలు పాటించని ఏ సంస్థను ఉపేక్షించేది లేదు:

మంత్రి రామ్మోహన్ నాయుడు



2




2

# ఆంధ్రప్రదేశ్ క్రియేటివ్ ఎకానమీకి గ్లోబల్ అవకాశాలు

- 'క్రియేటర్ ల్యాండ్' ప్రాజెక్ట్‌కు కాన్వా భాగస్వామ్యాన్ని ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్
- సాన్‌ఫ్రాన్సిస్కోలో కాన్వా ప్రముఖులతో భేటీ
- అమరావతిని ప్రపంచస్థాయి ఎంటర్‌టైన్‌మెంట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు
- యువతకు సృజనాత్మక నైపుణ్యాలు, డిజిటల్ ఉద్యోగాల్లో విస్తృత అవకాశాలు


అమరావతి, డిసెంబర్ 9

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనలో భాగంగా సాన్‌ఫ్రాన్సిస్కోలో డిజిటల్ డిజైన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థైన కాన్వా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాన్వా చీఫ్ కస్టమర్ సక్సెస్ అధికారి రాబ్ గిగ్లియోతో ఆయన విస్తృత చర్చలు నిర్వహించారు. రాష్ట్ర యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించే దిశగా ఈ సమావేశం ముఖ్య అడుగుగా నిలిచింది. మంత్రి లోకేష్ మాట్లాడుతూ, అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా, ప్రపంచస్థాయి వినోద%-%సృష్టి నగరంగా (ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ) తీర్చిదిద్దే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను క్రియేటివ్ ఎకానమీ కేంద్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 'క్రియేటర్ ల్యాండ్' ప్రాజెక్ట్కు కాన్వా భాగస్వామ్యం అందించాలన్న ఆహ్వానాన్ని ఆయన అందించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో కొనసాగాల్సిందే

-సుప్రీంకోర్టు

2



# ఆయనకు రాజకీయంగా ఒక్క శత్రువు కూడా లేరు:

-డిసెంబర్ 11 నుంచి 25 వరకు 'అటల్ సందేశ్ యాత్ర'

-యాత్రలో పాల్గొనాలని కూటమి ప్రజాప్రతినిధులకు సీఎం చంద్రబాబు పిలుపు

-వాజ్‌పేయిని రాజకీయ భీష్ముడిగా అభివర్ణించిన వైనం



2

# ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది

-ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ

-ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని విమర్శ

2



# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

1983 ఏప్రిల్‌లో సోనియా గాంధీకి భారత పౌరసత్వం లభించగా, అంతకుముందే 1980లో న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారని పిటిషనర్ ఆరోపించారు. ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సమర్పించడం వల్లే ఇది సాధ్యమైందని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. అయితే, ఈ పిటిషన్‌ను మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సెప్టెంబర్ 11న కొట్టివేసింది.కింది కోర్టు తీర్పును సవాలు చేస్తూ త్రిపాఠి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను 2026 జనవరి 6వ తేదీకి వాయిదా వేశారు.గతంలో మెజిస్ట్రేట్ కోర్టు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 329 ప్రకారం ఎన్నికల సంబంధిత అంశాలలో న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని పేర్కొంటూ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే, ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కాదని, ఫోర్జరీ వంటి క్రిమినల్ నేరానికి సంబంధించినదని పిటిషనర్ వాదిస్తున్నారు. ఈ అంశం గతంలో రాజకీయంగానూ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

# ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని, అయితే ప్రణాళికా లోపాల కారణంగా ప్రయాణికులకు కలిగించిన తీవ్ర ఇబ్బందులకు సంస్థను బాధ్యుల్ని చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, నిబంధనలు పాటించని ఏ ఎయిర్‌లైన్స్ సంస్థను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఈ సంక్షోభం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఇండిగో తన రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించాలని డీజీసీఏ ఆదేశించింది. షెడ్యూళ్లను సమర్థంగా నిర్వహించడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్ చేసినట్లు ఇండిగో తెలిపిందని రామ్మోహన్ నాయుడు సభకు వివరించారు. ఈ నెల 5 నుంచి 15 వరకు రద్దయిన విమానాల రిఫండ్లు, బ్యాగేజీ సమస్యలు మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రయాణికులను ఆదుకోవడానికి విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధించిందని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా రీబుకింగ్‌లు చేశారని తెలిపారు. పైలట్లు, సిబ్బంది రోస్టరింగ్ నిబంధనల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.మంత్రి ప్రకటన అనంతరం కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దేశంలో పటిష్ఠమైన, ప్రయాణికులే ప్రథమ ప్రాధాన్యతగా ఉండే విమానయాన రంగాన్ని నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

# మోదీ ఓ అభినవ బ్రిటీషర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు.స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. “స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా ‘వందేమాతరం’ అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?” అని షర్మిల నిలదీశారు.వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ‘విభజించు – పాలించు’ సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో కొనసాగాల్సిందే

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రతి రాష్ట్రం తప్పనిసరిగా కొనసాగించాల్సిందేనని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో, ఆ సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ నిర్వహణలో ఎదురవుతోన్న పరిస్థితులను పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.పిటిషన్లపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన బీఎల్ఓ (బూత్ లెవల్ అధికారులు), ఇతర అధికారులకు బెదిరింపులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, వీటిని తమ దృష్టికి తీసుకురావాలని లేకపోతే గందరగోళ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. బీఎల్ఓలకు బెదిరింపులు వస్తే, ఎస్ఐఆర్ ప్రక్రియలో అంతరాయాలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వారి భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది.బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి పరిష్కార మార్గాలను అనుసరించాలని సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడినా అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటున్నామని ఎన్నికల సంఘం కోర్టుకు తెలియజేసింది

## భారత్‌లో మైక్రోసాఫ్ట్ అత్యంత భారీ పెట్టుబడి...

ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో అత్యంత భారీ పెట్టుబడికి సిద్ధమైంది. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాన్ని బలోపేతం చేసేందుకు ఏకంగా రూ.1.5 లక్షల కోట్లు (17.5 బిలియన్ డాలర్లు) పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది.ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదేనని సత్య నాదెళ్ల తెలిపారు. రానున్న నాలుగేళ్లలో (2026-2029) ఈ నిధులను వెచ్చించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ పెట్టుబడి ద్వారా భారత్‌లో ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, సామర్థ్యాల పెంపునకు కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంపై సత్య నాదెళ్ల ఎక్స్ వేదికగా స్పందిస్తూ, “భారత్ ఏఐ అవకాశాలపై ప్రధాని మోదీతో స్ఫూర్తిదాయకమైన చర్చ జరిగింది. దేశ ఆశయాలకు మద్దతుగా ఈ పెట్టుబడి పెడుతున్నాం” అని పేర్కొన్నారు.ఈ ప్రకటనపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. “ఏఐ విషయంలో ప్రపంచం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోంది. సత్య నాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగింది. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడికి భారత్‌ను ఎంచుకోవడం సంతోషకరం” అని మోదీ తన పోస్ట్‌లో తెలిపారు. దేశ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏఐ శక్తిని సృజనాత్మకంగా వినియోగించుకుంటుందన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.ఇప్పటికే భారత్‌లో హైదరాబాద్, పుణే వంటి నగరాల్లో బలమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్ తాజా పెట్టుబడి... దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, స్టార్టప్‌లకు భారీ ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష...

ప్రభుత్వ పనితీరులో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రీవెన్స్‌ల పరిష్కార నివేదికను సీఎం ముందుంచారు. గతేడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1 వరకు తమ శాఖకు మొత్తం 5,28,217 ఫిర్యాదులు అందాయని, వాటిలో ఇప్పటికే 4,55,189 పరిష్కరించామని అధికారులు సీఎంకు వివరించారు. మరో 73 వేల ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది జూన్ నుంచి పాలనా సంస్కరణలు, ఆటోమేషన్ ప్రక్రియల కారణంగా గ్రీవెన్స్‌ల పరిష్కారం గణనీయంగా వేగవంతమైందని అధికారులు పేర్కొన్నారు.

భూముల రీసర్వే, 22ఏ జాబితాకు సంబంధించిన పురోగతిని అధికారులు చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని 6,693 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి చేసి, వివరాలను వెబ్ ల్యాండ్ 2.0 పోర్టల్‌లో నమోదు చేశామని తెలిపారు. రీసర్వేలో పొరపాట్లకు తావులేకుండా రికార్డుల అప్‌డేషన్ ప్రక్రియలు చేపట్టామని, ఇది భూ సంబంధిత సమస్యలను తగ్గించడానికి దోహదపడుతుందని వివరించారు.

అదేవిధంగా, 22ఏ జాబితా నుంచి భూములను తొలగించాలని కోరుతూ జూన్ నుంచి ఇప్పటివరకు 6,846 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఎక్స్-సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954కు ముందు అసైన్డ్ భూములు పొందిన వారి భూములను నిబంధనల ప్రకారం 22ఏ జాబితా నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పెంచేందుకు రాష్ట్రంలో 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలను ఆధార్‌తో అనుసంధానిస్తున్నట్లు అధికారులు చెప్పగా, సీఎం అభినందించారు. దీనివల్ల అనర్హులను గుర్తించడం సులభమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.10,169 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను సీఎంకు వివరించారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భూ రికార్డుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డిజిటల్ ప్రక్రియలను వేగవంతం చేయడం ద్వారా భూ సంబంధిత వివాదాలను తగ్గించి, పేదలకు వారి హక్కులు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనాన్ని, సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ సంస్కరణలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆయనకు రాజకీయంగా ఒక్క శత్రువు కూడా లేరు:

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలో నిర్వహించనున్న ‘అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన’ యాత్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే కూటమి నేతలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 11 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఈ యాత్రలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు.

మంగళవారం ఆయన ఎన్డీయే ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, యాత్రకు సంబంధించిన పలు సూచనలు చేశారు. వాజ్‌పేయి అందించిన సుపరిపాలన సందేశాన్ని ప్రజల్లోకి, ముఖ్యంగా యువతలోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గాన్ని చంద్రబాబు అభినందించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వాజ్‌పేయిని ‘రాజకీయ భీష్ముడు’గా అభివర్ణించారు. ఆయన శత జయంతి వేడుకల నేపథ్యంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి బలమైన పునాదులు వేశారని, ఆయన అమలు చేసిన విధానాలే దేశాభివృద్ధికి బీజాలు వేశాయని కొనియాడారు. “వాజ్‌పేయికి రాజకీయంగా శత్రువులు లేరు. ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని ఆయన దేశానికి అందించారు” అని చంద్రబాబు పేర్కొన్నారు.వాజ్‌పేయి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

ఒక సాధారణ కుటుంబంలో జన్మించి, తన అవిరళ కృషితో అత్యున్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. తొమ్మిదిసార్లు లోక్‌సభకు, రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికవ్వడమే ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. కేవలం 18 ఏళ్ల వయసులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న దేశభక్తుడని కొనియాడారు. 1998లో పోఖ్రాన్-2 అణుపరీక్షలు నిర్వహించి ప్రపంచానికి భారతదేశ సత్తాను చాటారని, కార్గిల్ యుద్ధంలో శత్రువులకు దీటైన జవాబు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు.

వాజ్‌పేయి హయాంలో చేపట్టిన స్వర్ణ చతుర్భుజి (గోల్డెన్ క్వాడ్రిలేటరల్) రహదారి ప్రాజెక్టు దేశ గతిని మార్చేసిందని చంద్రబాబు అన్నారు. టెలికాం, విమానయాన రంగాల్లో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది కూడా ఆయనేనని తెలిపారు. “ఆయనతో నాకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉంది. రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎంతో సహాయం చేశారు. రాష్ట్రం తరఫున ఏది అడిగినా కాదనే వారు కాదు. ప్రజలకు ఏది ఉపయోగమో అదే చేసేవారు. విధానాల రూపకల్పనలో చాలా వేగంగా నిర్ణయాలు తీసుకునేవారు” అని చంద్రబాబు తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఎన్టీఆర్, వాజ్‌పేయిలను చూస్తే సుపరిపాలన ఎలా ఉండాలో అర్థమవుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ కూడా ఒక విలక్షణమైన వ్యక్తిత్వమున్న నేత అని, ఆయన ఎప్పుడూ ప్రజలకు మంచి చేయాలనే తపనతో ఉండేవారని అన్నారు. “అప్పుడు అణుపరీక్షలు అయినా, ఇప్పుడు సిందూర్ ఆపరేషన్ అయినా.. నిన్నటి చతుర్భుజి అయినా, నేటి సాగర్‌మాల అయినా.. అన్నీ ఎన్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలే” అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా 2047 నాటికి దేశాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, యువతకు గొప్ప స్ఫూర్తినిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

# ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది

ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు.


1. సీఈసీ స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?
2. ఎస్ఐఆర్ ప్రక్రియలపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో, ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
3. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?... అని ప్రశ్నించారు.

# ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా, జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు..

**-ఎలాంటివి అక్రమ రవాణ జరగకుండా పకడ్బందీగా చెక్ పోస్ట్ ల నిర్వహణ..**

**-సుమారు 1100 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో మూడు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు..: -జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 09 :మొదటి విడత స్థానిక ఎన్నికలు సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట, పటాన్ చెర్వు (భానూర్), గుమ్మడిదల, హత్నూర మండలాలలో మొత్తం 136 గ్రామ పంచాయితీలకు గాను 7-ఏకగ్రీవం కాగా, 129 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ డే రోజున ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలను తీసుకోవడం జరిగిందని, ప్రహరీ గోడ లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, తాత్కాలిక ప్రహరీలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. పోలింగ్ డే రోజున ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండవలసిన కనీస వసతులు ఉండేలా చూడాలని సంబంధిత ఎస్.హెచ్.ఓ లకు సూచనలు చేశారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల



ముందు నుండి 09-12-2025 సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ పూర్తయ్యేవరకు సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం పూర్తిగా నిషేదం అన్నారు. మద్యం, డబ్బుల పంపిణీ చేసినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.సోషల్ మీడియాలో, ఇతర ప్రసార మాధ్యమాలలో వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసినా అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

పంచాయితిరాజ్ సెక్షన్ 219: పోలింగ్ కేంద్రాలలో లేదా సమీపంలో ప్రచారం చేయడం నిషేధం. పోలింగ్ కేంద్రం నుండి నిర్దిష్ట దూరంలో ప్రచారం చేయడం, ఓట్లను వేయమని అడగడం, ఓటర్ల ఒప్పించడం మొదలైనవి చేయకూడదు.

పంచాయితిరాజ్ సెక్షన్ 220: పోలింగ్ స్టేషన్, పోలింగ్ కేంద్రం సమీపంలో ఇష్టానుసారంగా ప్రవర్తించినందుకు జరిమానా. లౌడ్ స్పీకర్లు, అరుపులు, పోలింగ్ స్టేషన్ సమీపంలో ఓటర్లు/ఎన్నికల సిబ్బందికి ఇబ్బంది కలిగించే విధంగా క్రమరహితంగా ప్రవర్తించడం నేరం, శిక్ష: 3 నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుంది. పంచాయితిరాజ్ సెక్షన్ 223: పోలింగ్ స్టేషన్‌కు లేదా సమీపంలోకి ఆయుధాలతో వెళ్లడం నిషేధం పోలింగ్ స్టేషన్‌కు ఆయుధాలతో వెళ్ళితే శిక్షార్హులు (అధికారిక పోలీసులు/అధికారులు కాకుండా).

శిక్ష: 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా.

పంచాయితిరాజ్ సెక్షన్ 225: ఏ ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్ లేదా కౌంటింగ్ ఏజెంట్‌గా వ్యవహరించకూడదు.



# అరకు లోయలో అక్రమ నిర్మాణాల జోరు

## -పట్టించుకునేది ఎవరు. మా ఇష్టం

## -మాకు అడిగేది ఎవరు తేజ మెడికల్, మామూళ్ల మత్తులో అధికారులు.

అక్షర విజేత అరకులోయ..
అల్లూరి సీతారామరాజు జిల్లా మన్య ప్రాంతమైన అరకులోయ పట్టణములో గిరిజన చట్టాలకు విరుద్ధంగా రోజురోజుకు అక్రమ నిర్మాణాలు జోరు పెరిగిపోతుంది వాస్తవానికి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అమల్లో ఉన్న గిరిజనుల చట్టాల ప్రకారం గిరిజన నేత్రులు అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదు మొదటి భవనానికే ఇక్కడ అనుమతులు లేకపోగా గిరిజన నేత్రులు బహుళ అంతస్తులు భవన నిర్మాణాలను వాణిజ్య సముదాలను చేపడుతూ గిరిజన చట్టాలకు సవాలు ఇసురుతున్నారు. దీనికి నిదర్శనంగా అరకులోయ పట్టణములు జరుగుతున్న కొన్ని అక్రమ భవన నిర్మాణాలను పేరుకొనవచ్చు అరకులోయ పట్టణంలో తేజ మెడికల్ షాప్ ఫుట్పార్తు సైతం లెక్కచేయకుండా దర్జాగా ఓ గిరిజన నేత్రుడు భవన నిర్మాణం చేపడుతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉండిపోతున్నారని గిరిజనులు గిరిజన సంఘ నాయకులు ప్రజాసంఘ ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు ఇది ఇలా ఉండగా గిరిజన నేత్రుడు నిర్మిస్తున్న అక్రమ భవన వాణిజ్య నిర్మాణ చేపడుతున్నారని ఈ ప్రాంత గిరిజనులు మండి పడుతున్నారు . ఓ గిరిజన నేత్రుడు బడా వ్యాపారి కావడంతో దర్జాగా అక్రమ భవన నిర్మాణం చేయపడుతున్న అధికారులు పట్టించకపోవడంపై ఆదివాసులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు, ఆ గిరిజన నేత్రలతో రెవిన్యూ పంచాయితీ అధికారులు ముందుగానే కుమ్మక్కై భారీ స్థాయిలో మామూలు స్వీకరించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తారని విమర్శలు ఈ ప్రాంతంలో వినిపిస్తున్నాయి, అక్రమ భవన నిర్మాణాలు చేపట్టే అ వ్యక్తి బడా వ్యాపారి కావడంతో అధికారులు ఆ వ్యాపారికి తలవొగ్గి గిరిజనుల చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆపోతున్నారు. ఓగిరిజన నేత్రుడు భారీ వాణిజ్య సముదాయంతో నిర్మాణం చేపట్టడం తో గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ పిఓ జిల్లా అధికారులు యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని, స్థానిక గిరిజనులు గిరిజన సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# గంజాయి సహా మత్తు పదార్థాల నిర్మూలనపై ఉక్కు పాదం మోపాలి

**-జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా**

**-ఎస్.రాయవరం పి.ఎస్ సహా నక్కపల్లి రూరల్ సర్కిల్ స్టేషన్ లో ఎస్పీ వార్షిక తనిఖీలు**

**-నేర నియంత్రణ మహిళా భద్రత గంజాయి నిర్మూలనపై ఉక్కు పాదం మోపాలి**

**-పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి**

నక్కపల్లి,ఎస్. రాయవరం, (అక్షర విజేత) :
జిల్లాలో గంజాయి నిర్మూలనలో భాగంగా
గంజాయి సహా మత్తు పదార్థాల నిర్మూలనపై ఉక్కు పాదం మోపాలని
అనకాపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు.
జిల్లాలోని పోలీస్ స్టేషన్లవార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన మండల కేంద్రం ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ సహా నక్కపల్లి రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన మీదట వార్షిక తనిఖీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన నర్సీపట్నం డిఎస్పి పి.శ్రీనివాసరావుతో కలిసి స్థానిక స్టేషన్ రికార్డులు,అక్కడ గల వసతులు,సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణ,మహిళా భద్రత,మత్తు పదార్థాల నియంత్రణ తదితర కీలక అంశాలపై స్టేషన్ హౌస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.
నక్కపల్లి సర్కిల్ రికార్డులను తనిఖీ చేసిన ఎస్పీ,తీవ్రమైన నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ తూహిన్ సిన్హా ఇక్కడ స్టేషన్ పోలీస్సిబ్బంది యోగ సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.
కేసుల దర్యాప్తు,సాంకేతిక వినియోగం?పెండింగ్ కేసుల సీడీ ఫైళ్ళను (సిడి ఫైళ్ళు) పరిశీలించిన మీదట దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ?ఎస్పీ తూహిన్ సిన్హా మాట్లాడుతూ సమర్థవంతమైన పోలీసింగ్ వ్యవస్థను రూపొందించడానికి భారత ప్రభుత్వ ప్రాజెక్ట్ చేపట్టిన క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ (సిసిటిఎన్ఎస్) వ్యవస్థలో భాగంగాఎప్పటికప్పుడు ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నుండి కోర్టు తీర్పు వరకు పూర్తి వివరాల నమోదుతో పాటు విధిగా పారదర్శకతను పాటించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈనెల 13న జరగనున్నజాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా రాజీ పడేందుకు వీలున్న కేసులను గుర్తించి పరిష్కర చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి తదితర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలనిఎస్పి ఆదేశించారు.గంజాయి అక్రమ రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు (దాడులు) ముమ్మరం చేయాలన్నారు.
?అనుమ్మాస్పద వ్యక్తులు సహా పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు
?సైబర్ నేరాలకు సంబంధించి అవగాహన సదస్సుల ద్వారా ప్రజా చైతన్యం తీసుకురావాలని అన్నారు.?పెరుగుతున్న సైబర్ నేరాల (ఫిషింగ్, ఆన్లైన్ మోసాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు వీలుగా గ్రామ,పట్టణ స్థాయిలో విస్తృస్థాయి అవగాహన సదస్సులు నిర్వహించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణ,సబ్ ఇన్స్పెక్టర్ విభీషణరావు లను ఆదేశించారు.
?మహిళల భద్రతలో భాగంగా మహిళలు,
విద్యార్థినుల భద్రత కోసం శక్తి యాప్ పై సచివాలయ మహిళా పోలీసుల ద్వారా చట్టాలపై (పోక్సో,ఈవ్ టీజింగ్) అవగాహన కల్పించాలను ఎస్పీ ఆదేశించారు.
?ప్రతి విద్యార్థిని సహ మహిళలు తమ ఫోన్లలో విధిగా
శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా ప్రోత్సహించడం ద్వారా
వారికి పోలీసులు అండగా ఉన్నారనే భరోసా కల్పించాలని ఎస్పి తుహిన్ సిన్హా
పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.?రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నిఘా నేత్రాలను (సీసీటీవీ)
-గ్రామాలు,ప్రధాన కూడళ్లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును విస్తరించాలని ఆదేశించారు.నేరాల ఛేదనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు.
ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘమన సహ
?ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా పోలీసు విభాగం విస్తృత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా సూచించారు.
పోలీసు అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, నక్కపల్లి రూరల్ సీఐ ఎల్.రామకృష్ణ, ఎస్.రాయవరం ఎస్సై ఏ.విభీషణరావు సహ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తాటియకులాగూడెంలో రహదారి పనుల పరిశీలన - ఎమ్మెల్యే బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి
అశ్వరావుపేట%-%పట్టిసీమ మధ్య నిర్మాణంలో ఉన్న నూతన జాతీయ రహదారి పనులలో భాగంగా తాటియకులాగూడెం వద్ద జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణాన్ని మంగళవారం పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు పనుల నాణ్యత, సాంకేతిక ప్రమాణాలపై జాతీయ రహదారి విభాగాధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.పరిశీలనా కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు.

# "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"



చిలకలూరిపేట అక్షర విజేత
శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు"గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి 7 వ వార్డులో క్లస్టర్, యూనిట్, అధ్యక్ష, కార్యదర్సులు, బూత్ కన్వీనర్ లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న చిన్న చిన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. పెద్ద సమస్యలు, అభివృద్ధి పనులు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ బలోపేతం కావడానికి వార్డుల వారీగా చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించడమైనది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, వార్డు అధ్యక్ష కార్యదర్సులు బాజీ, , అల్లాబక్షు,బషీర్, జహంగీర్, సాయి, అల్లాబక్షు,పాపారావు,రియాజ్, అన్వర్, కరీముల్లా, మస్తాన్వలి,జంగా వినాయకరావు, కనమర్లపూడి రమేష్, గోల్డ్ సుభాని తదితరులు పాల్గొన్నారు



# పల్లా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం.

బుట్టాయగూడెం . అక్షర విజేత.
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ను గాజువాక పార్టీ కార్యాలయం నందు ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం లోని పలు సమస్యలు గురించి ప్రస్తావించడం జరిగిందని తెలియజేశారు. నియోజకవర్గం లోని పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన జాగ్రత్తలను పల్లా శ్రీనివాస్ కు వివరించినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు మరియు కార్యకర్తలు ఇప్పటి నుంచే సంసిద్ధత కావాలని పల్లా శ్రీనివాస్ బొరగం కు వివరించినట్లు ఆయన తెలిపారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి , త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బొరగం కు పల్లా సూచించారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేటట్లు చూడడం ప్రతి ఒక్క నాయకుని మరియు కార్యకర్త బాధ్యత అని పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. సమస్యల పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారని,బొరగం శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వరరావు, పొట్టా రామారావు, ఆచంట సూర్యనారాయణ , గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, సాధనల బుసిబాబు, పేరుబోయిన శ్రీనివాస్, బచ్చల వెంకటేశ్వరరావు, రాజు, గండబోయిన శ్రీనివాసరావు, దౌలూరి సూర్యనారాయణ మరియు వాసిరెడ్డి రామ్మోహన్ పాల్గొన్నారు.



# అరకులో ఘనంగా సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు..

అక్షర విజేత అరకులోయ..
కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్య సభ సభ్యురాలు, సోనియా గాంధీ, 79వ జన్మదిన వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలము సి కోలనీ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా పాచిపెంట చిన్నస్వామి మీడియాతో మాట్లాడుతూ, సోనియా గాంధీ భర్త మాజీ ప్రధాని రాజీవ్ మరణాంతరం పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని తిరిగి పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన వీరవనిత శ్రీమతి సోనియా గాంధీ అని, ఆమె ఎంతో కష్టంతో పార్టీని అధికారంలో తీసుకువచ్చినను, ప్రధానమంత్రి పదవి తీసుకోకుండా, తను గాని తన కుమారుడు రాహుల్ గాంధీని గాని దూరంగా ఉంచి ప్రధానమంత్రిగా ఆనాడు పది సంవత్సరాలు మన్మోహన్ సింగ్ గారిని ప్రధానమంత్రిగా చేసి దేశాన్ని ముందుకు నడిపించిన వీర వనిత త్యాగమూర్తి ఏ పదవీ కాంక్షలేనీ రాజకీయ మహిళా మహా నాయకురాలుగా ఖ్యాతి గడిచిందని, భవిష్యత్తులో ఆ భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలను మెండుగా ప్రసాదించాలని ఆమె అనుభవంతో కాంగ్రెస్ పార్టీకి ఈ భారత దేశానికి సంక్షేమ అభివృద్ధి పాలనకై ఆమె తగు సలహాలు సూచనలు ఇవ్వాలని చిన్నస్వామి ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాంగి గంగాధర్ ఓబీసీ జిల్లా చైర్మన్ కన్నూరీ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి భగత్ రామ్ సమర్ధి అప్పల స్వామి యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొనరు.



# పేట ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్నదానం

**రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి చేతుల మీదుగా వృద్ధులకు అన్నదానం**

చిలకలూరిపేట అక్షర విజేత
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపీయూ డబ్ల్యూజే కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఒక ముఖ్యమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.కుటుంబ సభ్యులలో ఒకరు తమ అమ్మమ్మగారి జ్ఞాపకార్థంగా వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి హాజరై,తమ చేతుల మీదుగా వృద్ధులకు అన్నదానంచేశారు.ఈ సందర్భంగా షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రేమ జీవితంలో విలువైన అనుభవాలను, ఆశీర్వాదాలను అందించే వృద్ధులకు సేవ చేయడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయనఉద్ఘాటించారు.కేవలం వృత్తి పరమైనబాధ్యతలతో పాటు, ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు. తమ అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక మంచి కార్యక్రమం ద్వారా ఇతరుల ఆకలి తీర్చడానికి కృషి చేసిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రటరీ షేక్ దరియావలి గూడూరు సుబ్బు, కొచ్చర్ల చందు, పెనుమల మనోహర్, సభ్యులు వృద్ధాశ్రమం నిర్వాహకులు మరియు పలువురు పాల్గొన్నారు.



# నిబంధనల పేరిట రైతుల్ని నష్టపరిస్తే ఎలా? : ప్రత్తిపాటి

**- సీసీఐ నిబంధనలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. తేమశాతం..గుడ్డికాయ పేరిట రైతుల కష్టాన్ని గుర్తించకపోవడం విచారకరం.**

**- రైతులు సమస్యల్ని కలెక్టర్ తో చర్చిస్తే.. వారుకూడా నాణ్యత తక్కువున్న పత్తికి తగిన ధర చెల్లించాలని కోరగా..నిబంధనలు అంగీకరించవంటున్నారు.**

**- నిబంధనలు సడలించైనా పత్తి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడతాం.**

**- సమస్య తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడితో చర్చించి రైతులకు న్యాయం జరేగేలా చూస్తాను.**

**- సీసీఐ కొనుగోలు కేంద్రాన్నితనిఖీ చేసి, రైతులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత
సీసీఐ కొనుగోళ్లపై పత్తి రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎంతో కష్టపడి పత్తిని తీసుకొస్తే నిబంధనల పేరిట వెనక్క పంపడం న్యాయం కాదని, నాణ్యత తక్కువ ఉన్న పత్తికి కూగా తగిన ధర నిర్ణయించి కొనుగోలు జరిపి రైతులకు న్యాయం చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సీసీఐ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు.

నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష్ణ ఎంటర్ ప్రైజెస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రత్తిపాటి తనిఖీచేశారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. అనంతరం సీసీఐ, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, పట్టువిడుపులతో వ్యవహరించి వారిని ఆదుకోవాలని ప్రతిపాటి సీసీఐ అధికారుల్ని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని వెనక్కు తీసుకెళ్లడం ఎంత కష్టమో ఆలోచించాలి

మొంథా తుపాన్ వల్ల, అధికవర్షాల వల్ల పత్తి నాణ్యతలో 5 శాతం తేడా వచ్చిందని, దాంతో గుడ్డికాయ ఎక్కువగా ఉన్నపత్తిని తీసేసి, మంచి పత్తికి తగిన ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారని, కానీ సీసీఐ ఆదేశాలు అలా లేవని అధికారులు చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దూరాభారం నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని మరలా వెనక్కు తీసుకెళ్లాలంటే ఏ రైతుకైనా ఇబ్బందేనన్న ప్రత్తిపాటి.. ధర తగ్గించి,.. నాణ్యతలేని సరుకును మినహాయించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇదే అంశాన్ని ఇక్కడున్న బయ్యర్లతో మాట్లాడితే, వారు తాము అలా సీసీఐ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు చేపట్టలేమని చెప్పినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

జీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ చెప్పారు

సమస్య తీవ్రత.. రైతాంగం ఇబ్బందుల దృష్ట్యా వెంటనే కలెక్టర్ తో మాట్లాడగా, వారు కూడా గుడ్డికాయ ఉన్న పత్తిని మినహాయించి మిగిలిన దాన్ని మంచి ధరకు తీసుకోవాలని బయ్యర్లకు సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రైతుల కష్టాలు, తన సూచనలపై సీసీఐ జీఎంతో మాట్లాడతానని, నిబంధనలు సడలిచేంలా చూస్తానని కలెక్టర్ తెలిపినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొనుగోళ్లు 5 రోజులు జరిగేలా చేడతామని ఈ సందర్భంగా సీసీఐ అధికారులు ప్రత్తిపాటికి చెప్పారు.

పత్తి కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళతాను

ఎంత పత్తిని కొనుగోలు చేసినా రైతు కష్టం.. నష్టం భరించలేనిది..ఎవరూ పూడ్చలేనిదన్న ప్రత్తిపాటి.. స్లాట్ రిజర్వేషన్ పరిమితిని పెంచాలని అధికారులకు సూచించామన్నారు.30 శాతం కొనుగోళ్ల పరిమితి పెంచితే 1200 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయవచ్చన్నారు. ఒక క్వింటాల్ కు ఎంత గుడ్డికాయ ఉంటుం దో లెక్కించి, దానికి అనుణంగా కొనుగోళ్లు చేపట్టేలా చూడాలని సీసీఐ అధికారుల్ని, బయ్యర్లను కోరడం జరిగిందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి





చంద్రబాబునాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకెళ్లి,, సీసీఐ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి.. రైతుల సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. స్లాట్ రిజర్వేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా కాకుండా జిల్లాలవారీగా అమలు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతామని ప్రత్తిపాటి తెలిపారు.

ప్రస్తుతం మూడు రోజులు మాత్రమే కొనసాగుతున్న కొనుగోళ్లను 5 రోజులకు పెంచాలి గతంలోనే కలెక్టర్ కు సూచించామని, దానిపై సీసీఐ అధికారులు అంగీకరించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ రైతులకు అనుకూలంగా ఉంటేనే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఏదిఏమైనా బయ్యర్లు కాస్త పారదర్శకంగా వ్యవహరిస్తేనే రైతుల సమస్య పరిష్కారమవుతుందన్నారు. పత్తిని బూరాల్లో కాకుండా లూజ్ గా తీసుకు రమ్మని బయ్యర్లు కండిషన్ పెట్టారని దాన్ని కూడా తొలగించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. చిలకలూరిపేట పరిధిలో 5 సీసీఐ కొనుగోలు కేంద్రాలుండగా, ఒక్కో కేంద్రంలో 1200 క్వింటాళ్ల చొప్పున రోజుకు 6 వేల క్వింటాళ్లు కొనుగోలు చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. , కానీ కేంద్రాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 40వేల క్వింటాళ్లు మాత్రమే కొన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఏది ఏమైనా రైతాంగం సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెడితేనే, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు..

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సిసిఐ అధికారులు, మార్కెటింగ్ అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణకోసమే 'సంజీవని' : ప్రత్తిపాటి

**-సమగ్ర ఆరోగ్య భద్రతా పథకమైన సంజీవనితో ప్రజల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం**

**- 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత
ప్రజలెవరూ తమ ఆరోగ్య సమస్యలపై అధైర్యపడవద్దని, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యసేవల్ని కూటమిప్రభుత్వం ఉచితంగానే అందించబోతోందని, రాష్ట్ర ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం, లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) నగదు చెక్కుల్ని పంపిణీ చేసి, వారి కుటుంబపరిస్థితులు..అనారోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల సమగ్ర ఆరోగ్య బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరక ఆరోగ్య బీమా అందించే విప్లవాత్మక యూనివర్సల్ హెల్త్ పాలసీని అందిస్తూ సంజీవని పేరిట





ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త పథకానికి శ్రీకారం చుట్టునన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల సమగ్రఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆయన చేస్తున్న ఆలోచన. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన దిశగా కొనసాగుతున్న ఆయన పనితీరును ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి కోరారు. సంజీవని పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా చిత్తూరు జిల్లాకుప్పంలో అమలుచేసి సత్ఫలితాలు సాధించారని, త్వరలోనే రాష్ట్రమంతా అమల్లో పెట్టనున్నట్టు మాజీమంత్రి పేర్కొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన అనంతరం.. తనను కలిసేందుకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి..వారి విజ్ఞప్తులు పరిశీలించి, సమస్యల్ని అధికారులకు తెలియచేశారు. వారంలో సమస్యలు పరిష్కారం కావాలని, అర్జీదారులతో నేరుగా తానే మాట్లాడతానని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టం చేశారు. రోడ్లు..డ్రైనేజ్ లనిర్మాణం.. పింఛన్లకు సంబంధించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి యంత్రాంగానికి సూచించారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, అంబటి సోంబాబు , కోడె హనుమంతరావు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడుదల రజిని మీడియా సమావేశం.

చిలకలూరిపేట అక్షర విజేత
చిలకలూరిపేట పట్టణంలోని తన నివాసంలో మంగళవారం మాజీ మంత్రి విడదల రజిని మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.చిలకలూరిపేటనియోజకవర్గంలోని అన్ని



గ్రామాల నుంచి మొత్తం 64,511 సంతకాలు సేకరించినట్లు వెల్లడించారు.రజిని తెలిపారు,కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం తీసుకోవడంతో, వైఎస్సార్సీపీ నిరసనలు చేపట్టిందని చెప్పారు.సేకరించిన సంతకాలను త్వరలోనే పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించనున్నట్లు తెలిపారు.చిలకలూరిపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఒక పోలీసు అధికారి కుమారుడు కావడం దురదృష్టకరమని, ప్రభుత్వం చట్ట ప్రకారం తగిన చర్యలుతీసుకోవాలని కోరారు. పోలీసులు తమ సహోద్యోగుల పిల్లలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆమె విమర్శించారు. వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడమే పోలీసుల పని అయిందని ఆమె ఆరోపించారు. ఐదుగురు కుటుంబాల్లో విషాదం నింపిన వారిని కఠినంగా శిక్షించాలని,అలాగే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ కుటుంబాలకు సహాయం అందించాలన్నారు బీసీ మహిళపై తప్పుడు ప్రచారం చేయడం టీడీపీ నేతల లక్ష్యమని వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్నవదంతులను నమ్మవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వేలేరుపాడు 'జనవాణి'లో పాల్గొన్న ఎమ్మెల్యే-చిర్రి

అక్షర విజేత వేలేరుపాడు :వేలేరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' జనవాణి ' కార్యక్రమం జనసందోహంతో కిక్కిరిసింది. మండల వ్యాప్తంగా వచ్చిన సమస్యలను ప్రత్యక్ష వేదికపై స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ప్రతి ఫిర్యాదుదారుని వ్యక్తిగతంగా కలుసుకుని వినిపించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ప్రతి అభ్యర్థనను నమోదు చేసి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించాం" అని తెలిపారు.జనవాణి కార్యక్రమం నిర్వహణపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,"సమస్యను వినిపించడానికి ఇక కార్యాలయాలు తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజలకు అందుబాటులోకి వచ్చి పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవలు ప్రశంసనీయం" అంటూ హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోడే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటి సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, వివిధ శాఖల అధికారులు, %ూ%4 టీమ్, కోటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు



**ఎస్.హెచ్ .జి మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపుతున్న ఎన్.ఐ.ఆర్.డి, ఎఫ్.డి.డి.ఐ సంస్థల శిక్షణా కార్యక్రమం ఉత్పత్తుల తయారీ,నాణ్యత ప్రమాణాలు, భద్రతా నియమాలపై శిక్షణ శిక్షణలో చురుగ్గా పాల్గొన్న మహిళలు-పేపర్ బ్యాగ్స్, లెదర్ బ్యాగ్స్ తయారు ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కేశినేని ఫౌండేషన్ కార్యాలయం**

అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి : విజయవాడ లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ సంస్థ సహకారంతో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్., ఎఫ్.డి.డి.ఐ సంస్థల్లో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందుతున్న ఎన్టీఆర్ జిల్లాలోని ఎస్.హెచ్.జి మహిళలు సద్వినియోగ పర్చుకుంటున్నారు.

డిసెంబర్ 8వ తేదీ నుంచి డిసెంబర్ 12 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో రెండు రోజు మంగళవారం ఎన్.ఐ.ఆర్.డిలో ఎస్.హెచ్.జి మహిళలు పొందిన శిక్షణ వివరాలను తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్.ఐ.ఆర్.డి లో హోమ్ బెస్ట్ ప్రొడక్ట్స్ తయారీ కి సంబంధించి ఉత్తమ్ ఇండస్ట్రీస్ కు చెందిన మానస నేతృత్వంలో పినాయల్ (తెలుపు, రంగు, హెర్బల్) , హ్యాండ్ వాష్ తయారీకి సంబందించి ఫార్ములేషన్, రసాయన లక్షణాలు, భద్రతా నియమాలు, నాణ్యత ప్రమాణాలపై అవగాహన శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం ప్రాక్టికల్ గా వాటిని ఏ విధంగా తయారు చేయాలో చూపించారు... మిశ్రమం తయారీ చేసేందుకు రసాయనాలు ఏ మోతాదు లో కలిపి తయారు చేయాలి...ఫిల్టరేషన్ ఏ విధంగా చేసుకోవాలనే అంశాలతో పాటు ప్యాకింగ్ ఏ విధంగా చేసుకోవాలనే అంశాలపై సవివరంగా శిక్షణ అందించారు. అలాగే హ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్రరావు నేతృత్వంలో హ్యాండ్ మేడ్ పేపర్ ను ఉపయోగించి ఫోటో ఫ్రేమ్స్ ఏ విధంగా తయారు చేయవచ్చు.. ఫోటో ఫ్రేమ్ డిజైన్స్, మెటీరియల్ సెలక్షన్ గురించి, ఎల్.పోల్డర్ తయారీ పై, ఫైల్ తయారీ కోసం కొలతలు ఏ విధంగా తీసుకోవాలి, ఫైల్స్ డిజైన్ ఎలా వుండాలి...హ్యాండ్ ఆన్ పోల్డర్ గురించి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం వీటిని ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు.

హోమ్ బెస్ట్ ప్రొడక్ట్స్, హ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీ లో శిక్షణ తీసుకున్న మహిళలు ట్రైనర్స్ ఆధ్వర్యంలో ఫినాయల్, పేపర్ బ్యాగ్స్ తయారు చేశారు. అలాగే గచ్చిబౌలి లో ఎఫ్.డి.డి.ఐ లో లెదర్, నాన్ లెదర్, గార్మెంట్స్ పై శిక్షణ పొందుతున్న మహిళలు శిక్షణలో భాగంగా లెదర్ బ్యాగ్ తయారు చేశారు.



